ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డిని కలిసిన డీసీసీ అధ్యక్షులు నూతి




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

దివ్యాంగులు దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 337 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 30 నవంబర్ 2025



## కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**రెండు కార్లు ఢీకొని ఐదుగురు మృత్యువాత**

**ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి**

**మంత్రాలయం దర్శనం కోసం వస్తుండగా ఘటన**

**మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు**

**కర్నూలు,29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కర్నూలు జిల్లా పరిధిలో శనివారం ఉదయం రెండు రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఓ ప్రమాదంలో రెండు కార్లు ఢీకొని ఐదుగురు కర్నాకట వాసులు దుర్మరణం చెందారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కొటేకల్ గ్రామం వద్ద ఈ ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.. రెండు కార్లు ఢీకొన్న ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా మొత్తం ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరో నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదోనికి మిగతా2లో...



## తీరం దాటనున్న దిత్వా తుఫాన్..

**- ఏపీ, తమిళనాడు, పుదుచ్చేరిలో రెడ్ అలర్ట్..!**

**అమరావతి,29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** శ్రీలంకలో విధ్వంసం సృష్టిస్తున్న దిత్వా తుఫాన్ భారత్‌లోని తీర ప్రాంతాలను ముంచెత్తనుంది. రాబోయే 24 గంటల్లో ఈ తుఫాన్ తమిళనాడు, పుదుచ్ఛేరి, ఆంధ్రప్రదేశ్‌లో తీరం దాటనుంది. శ్రీలంకలో భారీగా ఆస్తి, ప్రాణ నష్టానికి కారణమైన ఈ తుఫాన్ నవంబర్ 30 ఉదయానికల్లా తీరం దాటే అవకాశముంది.

మిగతా2లో...

## కర్నాటకలో మళ్లీ రాజకీయ సెగ

- కాంగ్రెస్ అధిష్టానం ఆదేశంతో సిద్దుతో డికె భేటీ
- ఇరువురు నేతలు బ్రేక్‌ఫాస్ట్ చర్చలు
- 2028లో గెలుపు కోసం చర్చించామని వెల్లడి






## ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

**స్టోరేజీకి అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ**

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**హైదరాబాద్,నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని మిగతా2లో...

## డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు

**- అప్రమత్తంగా ఉండాల్సిన తరుణం - ఫేక్ కాల్స్ ఎత్తి సమాచారం ఇవ్వరాదు - అనుమానం ఉటే 1930కు ఫిర్యాదు చేయాలి - ప్రజలను అప్రమత్తం చేసిన హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్**

**హైదరాబాద్,నవంబర్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** డిజిటల్ అరెస్ట్ పేరుతో దేశవ్యాప్తంగా పెరుగుతున్న కొత్త రకం సైబర్ మోసాల నేపథ్యంలో హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ యూనిట్ తాజాగా ప్రజలకు ముఖ్య హెచ్చరిక జారీ చేసింది. ఇలాంటి మోసాలు హైదరాబాద్‌లో కూడా విస్తరిస్తున్నాయి. నకిలీ పోలీస్, సీబీఐ, ఈడీ, కస్టమ్స్, లేదా కోరియర్ కంపెనీల అధికారులుగా నటిస్తూ కాల్‌చేసే మోసగాళ్లు, మనీ మిగతా2లో...






## భూములు అమ్ముకునే కుట్ర

**గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ వ్యాపారం**

**సిఎం రేవంత్‌పై సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ ఆరోపణలు**

## వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

- ముందుగా ఏటీఆర్ విమానాలు నడుపుతాం
- చురుకుగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు
- అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరు
- వరంగల్ పర్యటనలో మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి





## శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసిన దిత్వా..

**- 123 మంది దుర్మరణం**




## తిరుమల కల్తీనెయ్యి కేసు

**- మరో 11మందిని నిందితులుగా చేర్చిన అధికారులు**








## తెలంగాణలో రాజకీయ కోలాహలం

**ముగిసిన తొలిదశ నామినేషన్ల గడువు**

**హైదరాబాద్,నవంబర్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. రాష్ట్రంలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ పక్రియ గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే. శనివారంతో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. తొలి రోజే సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు అభ్యర్థుల నుంచి భారీ స్పందన లభించింది. రాష్ట్రవ్యాప్తంగా తొలిరోజు మిగతా2లో...

## 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

**రాజ్‌నాథ్ అధ్యక్షతన నేడు అఖిలపక్ష భేటీ**






## కెసిఆర్ ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు

**కొందరు మూర్ఖులు కనిపించడం లేదంటున్నారు**

**కెసిఆర్‌ది దొంగదీక్ష అన్న వారికి ఉద్యమం ఏంతెలుసు**

**కాంగ్రెస్ నేతలపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**హైదరాబాద్,నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కొందరు మూర్ఖులు కేసీఆర్ కనిపించడం లేదని అంటున్నారని.. గోడకు వేలాడదీస్తే తుపాకీ కూడా మౌనంగానే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ లేకపోతే తెలం గాణ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారు కేసీ ఆర్‌ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడు కేసీఆర్ దీక్ష.. దొంగ దీక్ష అని మాట్లాడుతున్నారని.. అడ్డమైన మాటలు కొం దరు మాట్లాడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. సింహం తన గాథను తాను చెప్పుకోకపోతే, వేటగాడు చెప్పే పిట్టకథనే నిజం అనుకుంటారు అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. దీక్షా దివస్

మిగతా2లో...

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు. 2047 వరకు మూడు ట్రిలియన్‌ల ఎకానమీకి చేరుకోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు. అనుకున్న లక్ష్యం చేరుకోవడానికి ప్లానింగ్ చేస్తున్నాం.. పవర్ డిమాండ్ రాష్ట్రంలో పదేళ్లుగా పెరుగుతుందని తెలిపారు. తాజాగా ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. 2014 నుంచి విద్యుత్తు 14.2 డిమాండ్ గ్రోత్ ఉందన్నారు.. 2020- 2021 నుంచి 5.44 గ్రోత్, 2024- 25లో 9.8 శాతం గ్రోత్ కనిపించిందని వెల్లడించారు. 2025 నుంచి 34, 35 వరకు తెలంగాణలో 6.4 గ్రోత్ ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన.. ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల ఒప్పందం.. పరిశ్రమలు.. డేటా సెంటర్లతో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 8.50 గ్రోత్ ఉండబోతుంది.. 2047 కి లక్ష 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం.. తెలంగాణలో 2026 ఏప్రిల్ నాటికి 24769 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది.. వాడే విద్యుత్తులో 50 శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలి.. ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు.. పదేళ్ల క్రితం ప్లాన్ చేసుకుని ఉంటే బాగుండేది.. అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ స్టోరేజ్ ప్లానింగ్ లేదు.. గ్రీన్ పవర్ ఎనర్జీ స్టోరేజ్‌కి తెలంగాణ అనుకూలం.. పదేళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు.. కానీ ఏపీ మొదలుపెట్టింది.. తెలంగాణలో మాత్రం ఆ ప్రయత్నమే లేదు.. థర్మల్ పవర్ కంటే.. గ్రీన్ ఎనర్జీ వస్తుంది.. కానీ తెలంగాణ అందుకోలేక పోయింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిలైట్ లాంటి వాళ్ళను నివేదిక ఇవ్వండి అని అడిగాం.. ఒక్కరోజు బ్లాక్ ఔట్ అయితే 1500 నుండి 2000 కోట్లు నష్టపోతం.. అని వెల్లడించారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు

(మొదటి పేజీ తరువాయి)

లాండరింగ్, టెర్రరిజం, నార్కోటిక్స్ కేసులు, ట్రాఫికింగ్ వంటి తీవ్ర నేరాల్లో కేసులు నమోదయ్యాయని చెప్పి ప్రజలను భయపెట్టి డబ్బు లాక్కోవడం ఈ స్కాం కీలక లక్ష్యంగా పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి కాల్స్ ద్వారా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. బాధితులకు వీడియో కాల్ లేదా ఫోన్ ద్వారా అరెస్ట్ చేస్తున్నాం అని నటిస్తూ, ఖాతాలను ఫ్రీజ్ చేస్తామని, వారెంట్లు జారీ అయ్యాయని నమ్మించి మోసం చేస్తారని హెచ్చరించారు. మోసగాళ్లు తమ కుట్రను బలపరచేందుకు నకిలీ వారెంట్లు, లేఖలు వంటి కట్టుకథల డాక్యుమెంట్లు తయారు చేసి పంపిస్తారు. అనుమానం లేకుండా ఉండేందుకు కుటుంబ ప్రతిష్టకు హాని కలుగుతుందని చెప్పి ఒత్తిడి పెంచుతారు. కేసు నుండి బయటపడాలంటే భారీ మొత్తం డబ్బు సేకరించి సుప్రీం కోర్టుకు డిపాజిట్ చేయాలి అని చెప్పి వెంటనే ట్రాన్స్ఫర్ చేయిస్తారు. కుటుంబ సభ్యులకు చెప్పొద్దని హెచ్చరిస్తూ సోషల్ ఇంజినీరింగ్ పద్ధతులను వినియోగిస్తారని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్ యూనిట్ ప్రజలకు స్పష్టమైన సూచనలు ఇస్తోంది.. డిజిటల్ అరెస్ట్ అనే దాంట్లో ఏమీ లేదు. నిజమైన పోలీసులు ఎప్పుడూ ఫోన్, లేదా వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయరు. కాలర్ స్పూఫ్ చేయబడవచ్చు కాబట్టి ఏ అధికారిక కాల్ వచ్చినా వెంటనే నమ్మేయకూడదు. పాన్, ఆధార్, బ్యాంక్ వివరాలు వంటి వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచకూడదు. అనుమానం వచ్చిన వెంటనే కాల్‌ను కట్ చేసి, కాలర్ ఇచ్చిన నంబర్లకు తిరిగి కాల్ చేయకుండా, స్థానిక పోలీస్ స్టేషన్ లేదా ప్రభుత్వ అధికారిక హెల్ప్‌లైన్ ద్వారా మాత్రమే ధృవీకరించాలి. మెసేజ్లు, స్క్రీన్‌షాట్లు, కాల్ లాగ్స్ వంటి సాక్ష్యాలను భద్రపరచడం కూడా చాలా ముఖ్యమని అధికారులు తెలిపారు. ఇలాంటి మోసాలు ఎదురైనపుడు వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేయాలని లేదా ఫిర్యాదు చేయాలని సూచించారు. తాజా అప్డేట్ల కోసం హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ అధికారిక సోషల్ మీడియా పేజీలను,ఖాతాలను ఫాలో కావాలని చెప్పారు. డిజిటల్ ప్రపంచం వేగంగా మారుతున్న కొద్దీ మోసగాళ్ల పద్ధతులు కూడా అధునాతనంగా మారుతున్నాయి. ఒక్క ఫోన్ కాల్, ఒక్క మెసేజ్ కూడా భారీ నష్టానికి దారితీసే ప్రమాదం ఉందన్నారు.

# వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

**హన్మకొండ,నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వరంగల్ విమానాశ్రయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇక్కడి నుంచి ముందుగా ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శనివారం వరంగల్‌లో పర్యటించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆ తర్వాత పౌరుల స్పందన బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతాం అన్నారు.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరయ్యాయి. కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని అన్నారు. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చింది. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని కిషన్‌రెడ్డి వివరించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి లేదని కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌దే పూర్తి బాధ్యత అని.. ఈ విషయంలో ఆ పార్టీది కపటనాటకమని ఎద్దేవా చేశారు. బీజేపీకి ప్రధాన శత్రువు కాంగ్రెస్ మాత్రమే అని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతికత లేదని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు బీసీలకే కేటాయిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహించాయని మండిపడ్డారు. బీసీలకు ఇచ్చే సీట్లలో ముస్లింలు పోటీచేసే అవకాశం ఉందని.. ఇది బీసీలకు అన్యాయం చేసినట్లు కాదా...? అని ప్రశ్నించారు. మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని స్పష్టం చేశారు కిషన్‌రెడ్డి.మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించిన భూసేకరణ చివరి దశలో ఉందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నుంచి పరిశ్రమలు పోతే మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడతారని.. ఈ విషయంపై తాము పోరాడుతున్నామని చెప్పుకొచ్చారు. పరిశ్రమలపై సీఎం రేవంత్‌రెడ్డి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

**న్యూఢిల్లీ,నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19వ తేదీ వరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించ నున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలపై చర్చకు విపక్షం కసరత్తు చేస్తోంది. సర్‌తో సహా ఢిల్లీ కాలుష్యం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇకపోతే కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో సహా 10 కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి. పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలకమైన బిల్లులలో 'ది ఆటకమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో పాటు సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసి)-2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు, అర్బిట్రేషన్, కాన్సిలియేషన్ (సవరణ) బిల్లు, ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు, ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు, కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు, ది హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు-2025, ది మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు-2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2025 ఉండనున్నాయి. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం-1992, డిపాజిటరీస్ చట్టం-1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (నియంత్రణ) చట్టం-1956లను విలీనం చేసేందుకు 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు-2025'ను కేంద్రం తీసుకువస్తోంది. జాతీయ రహదారుల విస్తరణ, పొడిగింపుకోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగంగా, అత్యంత పారదర్శకంగా జరిగేందుకు వీలుగా నేషనల్ హైవేస్ (సవరణ) బిల్లును తెస్తోంది. చేయని తప్పులకు కంపెనీ డైరెక్టర్లు బాధ్యులు అవుతున్నందున అవాంఛనీయ దర్యాప్తు, విచారణల నుంచి రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్బిట్రేషన్, కాన్సిలేయేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టనుంది. దీనిపై సూచనల కోసం కమిటీకి సిఫారసు చేసే అవకాశం ఉంది. కాగా, ది హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లుతో ఏకీకృత ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకురానుంది. కాగా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 240వ అధికరణ పరిధిలోకి తెచ్చే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతారని అనుకున్నప్పటికీ అలాంటి ఆలోచన ఏదీ లేదని ఇటీవల కేంద్రం ప్రకటించింది.

# తిరుమల కల్తీనెయ్యి కేసు

**- మరో 11మందిని నిందితులుగా చేర్చిన అధికారులు**

**తిరుమల,నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తితిదే కల్తీ నెయ్యి కేసులో సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ వేగవంతం చేసింది. కేసు నమోదు చేసిన సమయంలో 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొన్న సిట్.. తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది. వారిలో ఏడుగురు తితిదే ఉద్యోగులు ఉన్నారు. 2019-2024 మధ్య తితిదే కొనుగోలు విభాగంలో పని చేసిన జీఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై సిట్ కేసులు నమోదు చేసింది. గతంలో జీఎంలుగా పని చేసిన జగదీశ్వర్‌రెడ్డి, మురళీకృష్ణ, ఎస్వీ గోశాల పూర్వ డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి ఇందులో ఉన్నారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు పేర్కొన్న నిందితుల సంఖ్య 35కి చేరింది. వారిలో 10 మందిని అరెస్టు చేశారు.

# కెసిఆర్ ఎప్పుడు రావాలో అప్పడే వస్తారు

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఎప్పుడు బయటకు రావాలో అప్పుడే వస్తారని తెలిపారు. ఎదురుదాడి ఎలా చెయ్యాలో కేసీఆర్‌కు తెలిసినంతగా ఇంకెవరికీ తెలియదన్నారు. నాయకుడిని నాయకుడే అంటారని.. అర్భకుడిని అర్భకుడే అంటారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇలా మాట్లాడితే తనకు అహంకారం అంటారని.. కానీ తాను ఇలానే మాట్లాడుతానని.. ఏం చేసుకుంటారో చూసుకోండి అని అన్నారు. మహాభారతంలో పాండవులు హీరోలు.. విలన్లు కౌరవులు అని.. అలాగే రామాయణంలో హీరో శ్రీరాముడు... విలన్ రావణుడని తెలిపారు. ఇప్పుడు తెలంగాణ కథలో హీరో ఉన్నాడు... శకునులు, మారీచులు ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. చరిత్రను మలుపు తిప్పిన రోజు కేసీఆర్ దీక్ష చేసిన రోజు అని చెప్పుకొచ్చారు. సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న కేసీఆర్ నినాదం సునామీ సృష్టించిందన్నారు. కేసీఆర్ దీక్ష విఫలం కావాలని చాలా మంది ప్రయత్నం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ అనే పదాన్ని ఎవరూ తుడిచివేయలేరని స్పష్టం చేశారు. టైం బాగాలేనప్పుడు గ్రామ సింహాలు కూడా పులుల్లా గర్జిస్తాయంటూ ఎద్దేవా చేశారు. ఎన్నడూ జై తెలంగాణ అననోళ్ళు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. మొదటి నుంచి విలన్ పాత్ర పోషిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైఎలక్షన్స్‌కు రావాలంటూ సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి సవాల్ విసిరారు. సోనియా గాంధీని బలిదేవత అన్నది ఇప్పుడున్న ముఖ్యమంత్రి అని గుర్తుచేశారు. సోనియా గాంధీకి అసెంబ్లీలో ధన్యవాదాలు తెలిపిన సంస్కారి కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ దొంగ దీక్ష అయితే ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విరమించమని చెప్పిందని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకుందామని దీక్షా దివస్ సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు.

# కర్నాటకలో మళ్లీ రాజకీయ సెగ

**బెంగళూరు,నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** కర్నాటక సీఎం సిద్ధరామయ్య ఇంట్లో ఇవాళ డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ బ్రేక్‌ఫాస్ట్ చేశారు. గత కొన్నాళ్ల నుంచి కర్నాటకలో అధికార మార్పిడి జరిగే అవకాశం ఉంటుందని ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకున్నది. వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు శివకుమార్ సీఎం బాధ్యతలు అప్పగిస్తారన్న వార్తలు వ్యాపిస్తున్నాయి.ఆ ఇద్దరు నేతల భేటీ కీలకంగా మారింది. డీకే శివకుమార్‌తో ఇవాళ బ్రేక్‌ఫాస్ట్ చేశానని సీఎం సిద్ధరామయ్య తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. కావేరి రెసిడెన్స్‌లో సీఎం సిద్ధరామయ్యతో ఉదయం అల్పహారం తీసుకున్నట్లు శివకుమార్ కూడా ట్వీట్ చేశారు. కర్నాటక ప్రభుత్వ ప్రాధాన్యతలు, ముందున్న సవాళ్ల గురించి చర్చించనున్నట్లు ఆ పోస్టులో పేర్కొన్నారు.ఉప్మా, ఇడ్లీ, కేసరీ బాత్ తింటున్న ఆ ఇద్దరు ఫోటోలు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. అయితే శివకుమార్ వైపు కాంగ్రెస్ అధిష్టానం మొగ్గుచూపుతున్నట్లు కొన్ని విశ్వాస వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే బ్రేక్‌ఫాస్ట్ భేటీలో శివ-సిద్దు ఫార్ములా బయటకు వస్తుందని కొందరు భావిస్తున్నారు.అధికార మార్పిడి జరిగే వరకు మాత్రం ఇద్దరు నేతలు తమ పదవుల్లో కొనసాగనున్నారు.

# కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)



తరలించారు. కర్ణాటక నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దర్శనం కోసం మంత్రాలయం వెళ్తుండగా.. కోటేకల్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరిని కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా చిక్కహోసల్లి గ్రామానికి చెందిన.. వెంకటేశప్ప(60), ఆయన కూతురు మీనాక్షి(32), అల్లుడు సతీశ్(36), మనవళ్లు రుత్విక్, బన్నీగౌడ్‌లుగా తేల్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బెంగళూరు నుంచి మంత్రాలయం వెళ్తున్న కర్ణాటక బస్సు పత్తికొండ పరిధిలోని తుగ్గలి, రాతన గ్రామాల మధ్య బోల్తాపడింది. ఆ సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. వారిలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.

# తీరం దాటనున్న దిత్వా తుఫాన్..

(మొదటి పేజీ తరువాయి)

అందుకని ఈ రెండు రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతానికి భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుఫాన్ ప్రస్తుతం ఉత్తరం, వాయువ్యం దిశగా దూసుకొస్తుంది. దాంతో.. తమిళనాడు, పుదుచ్చేరితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు భారీ వర్ష సూచన పొంచి ఉంది. నవంబర్ 30న దిత్వా తుఫాన్ తీరం దాటనున్న నేపథ్యంలో రెడ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణశాఖ. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించింది. వాతావరణ శాఖ హెచ్చరికలతో ఏపీ, తమిళనాడు, పుదుచ్చేరిలో జాతీయ విపత్తు నియంత్రణ బృందాలు రంగంలోకి దిగాయి.

# శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసిన దిత్వా..

**శ్రీలంక,నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** దిత్వా తుఫాను శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసింది. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురవడం, కొండచరియలు విరగిపడటం, వరదలు పోటెత్తడం లాంటి ఘటనలతో జనం ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు 123 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. మరో 100 మంది గల్లంతయ్యారు.శ్రీలంక నుంచి ఉత్తర నైరుతి దిశగా తుఫాను కదులుతోంది. భారత దేశం దక్షిణ అంచుకు సమీపంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ దక్షిణ తీరంపై కూడా తుఫాను ప్రభావం చూపనుంది. ఈ నెల 30 నుంచి డిసెంబర్ 4 వరకు తుఫాను కారణంగా ఏపీ దక్షిణ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది.అదేవిధంగా తమిళనాడులో కూడా దిత్వా తుఫాను ప్రభావంతో రాగల 48 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని, బలమైన గాలులు వీస్తాయని ఐఎండీ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో చెన్నై విమానాశ్రయం అధికారులు ఇప్పటికే షెడ్యూల్ అయి ఉన్న 54 విమానాలను రద్దుచేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు.ద

# భూములు అమ్ముకునే కుట్ర

**సిద్దిపేట,నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గ్లోబల్ సమ్మిట్ పెట్టి భూములు అమ్ముకునేందుకు రేవంత్‌రెడ్డి ప్లాన్ చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం రియల్ వ్యాపరమం కోసమే ఈ సమ్మిట్ అని ఆరోపణలు చేశారు. సిద్దిపేటలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ..నవంబర్ 29వ తేదీ ఒక చరిత్ర.. ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు ఇదని చెప్పుకొచ్చారు. ఉద్యమానికి సిద్దిపేటకు అవినాభావ సంబంధం ఉందని గుర్తుచేశారు. సిద్దిపేటలో జరిగిన ఉద్యోగుల గర్జన ఒక చరిత్ర అని వివరించారు. కేసీఆర్ ఆమరణ దీక్ష ఒక చరిత్ర.. ఎన్నో త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు.'తెలంగాణ రాష్ట్రం కోసం మాజీ సీఎం కేసీఆర్ పోరాడారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కేసీఆర్ పోరాటం గురించి మూర్ఖంగా మాట్లాడుతున్నారు. డిసెంబర్ 9వ తేదీ తెలంగాణ రాష్ట్ర ప్రకటన కేసీఆర్ దీక్ష ఫలితమే. మిలియన్ మార్చ్ మా వంతు.. మిలియన్‌ల కొద్దీ డబ్బు మూటలు కట్టి ఢిల్లీకి పంపుడు కాంగ్రెస్ వంతు. తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్‌రెడ్డికి కోదండ రామ్ దగ్గర అయ్యారు. మన నిధులు, మన నీళ్లు మనకు దక్కేలా చేసింది కేసీఆర్. హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవ రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన ఉద్యమకారుడు అందెశ్రీకి నివాళులు అర్పించారు నాయకులు. అంతకుముందు దీక్షా దివస్ సందర్భంగా సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా నుంచి పొన్నాల బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో ఉద్యమ స్ఫూర్తి పైలాన్‌ను తిరిగి ఆవిష్కరించారు.

# తెలంగాణలో రాజకీయ కోలాహలం

(మొదటి పేజీ తరువాయి)

సర్పంచి పదవుల కోసం 3,242 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 1,821 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 4901 నామినేషన్లు దాఖలు. రెండో రోజు వార్డు మెంబర్ల స్థానాలకు 9643 నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు. రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు 8198 నామినేషన్లు, 11502 వార్డు మెంబర్ నామినేషన్లు దాఖలు అయినట్లు వెల్లడించారు. మొదటి విడతలో 189 మండలాల్లోని 4,236 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించనున్నది. 30వ తేదీన నామినేషన్ పత్రాల పరిశీలన చేపడతారు. డిసెంబర్ 3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. అదే రోజు పోటీలో ఉన్న తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే, అదే రోజు మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు చేపట్టి వార్డు సభ్యులు, సర్పంచుల ఫలితాలను వెల్లడిస్తారు.

# దివ్యాంగులు దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి

**● అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**






**హన్మకొండ,నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** దివ్యాంగులు దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జిల్లా స్థాయిలో దివ్యాంగుల ఆటల పోటీలను జిల్లా మహిళలు పిల్లలు దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు సంకల్ప సిద్ధులని వారికున్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే వారు ఎంచుకున్న రంగంలో రాణిస్తారని అన్నారు.దివ్యాంగులను కాపాడుకొనే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, ఆ దిశలో కృషి చేయాలని అన్నారు. వివిధ రకాల ఆటల పోటీలో పాల్గొనే వారు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపి జిల్లా పేరు నిల బెట్టాలని, అందుకు నిర్వాహకులు ఉత్సాహ వంతులైన దివ్యాంగులకు తగు సహకారం అందించాలని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలో వారిని రాష్ట్ర స్థాయిలో పంపంచి గెలుపొందిన వారికి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ మూడున రాష్ట్ర స్థాయిలో బహుమతి ప్రదానోత్సవం చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో క్యారమ్, చెస్, రన్నింగ్, షార్ట్ పుట్, జావెలిన్ త్రో తదితర పోటీలు నిర్వహించుటకు అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.కార్యక్రమంలో ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ కే అనితా రెడ్డి, డిప్యూటీ డీఎంఅండ్హెచ్వో డాక్టర్ టి మదన్ మోహన్ రావు, డాక్టర్ గీత, హనుమకొండ సిడిపివో ఎం విశ్వజ, బాలల పరిరక్షణ అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్వో రవి కృష్ణ, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ సుమలత, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది సుమలత, రజిత, శ్వేత,తేజశ్వి, రాజేష్,అరుణ, కళ్యాణి, రాజ్యలక్ష్మి, మానస, దివ్యాంగుల సంఘ ప్రతినిధులు బిల్ల మహేందర్, గాడిపల్లి ప్రశాంత్, ,టిటిడి ఆశ్రమ పాఠశాల, బన్ను,లిటిల్ ఫ్లవర్, మల్లికాంబ మనో వికాస కేంద్రం, ప్రభుత్వ దివ్యాంగ బాలుర బాలికల వసతి గృహ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం 4వ వార్డులో బీఆర్ఎస్ దళం బలపరిచిన యువ నాయకుడు ఎంపెల్లి రాజు నామినేషన్

**ప్రజాసేవే లక్ష్యంగా - "ఒక్క ఫోన్‌కాల్‌కు స్పందించే నాయకుడు" అని ప్రజల ప్రశంసలు**



**ములుగు జిల్లా,నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని 4వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా యువ నాయకుడు ఎంపెల్లి రాజు ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు. మూడో రోజు చివరి రోజున జరిగిన ఈ నామినేషన్ కార్యక్రమాన్ని సందర్శించిన స్థానిక ప్రజలు, యువకులు, మహిళలు వేలమంది తరలివచ్చి అభ్యర్థిని అభినందించారు.గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామ సమస్యలను సంబంధిత అధికారులు-సర్వే అధికారులు-స్థానిక నేతల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారం చూపించే నాయకుడిగా ఎంపెల్లి రాజుకు ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది.గ్రామంలో ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా.. "ఒక్క ఫోన్‌కాల్ చేస్తే చాలు..రాజు మా ముందే ఉంటాడు"అని 4వ వార్డు ప్రజలు గర్వంగా చెబుతుండటం ఆయనకు ఉన్న ప్రజాభిమానానికి నిదర్శనం.ఈరోజు నామినేషన్ సందర్భంగా 4వ వార్డు ప్రజలు ఏకగ్రీవంగా ఎంపెల్లి రాజును గెలిపించాలని సంకల్పించారు. యువత, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో ర్యాలీగా ఆయన వెంట నడుస్తూ తమ మద్దతు ప్రకటించారు."ఎంపెల్లి రాజు లాంటి సేవాభావం ఉన్న నాయకుడు మాకు దొరకటం అదృష్టం. మా సమస్యలకు మా వార్డులో ఎల్లప్పుడూ అండగా నిలిచాడు. అందుకే ఈసారి భారీ మెజార్టీతో గెలిపిస్తాం"అని స్థానికులు వెల్లడించారు.గత కొన్నేళ్లుగా గ్రామ అభివృద్ధి, సమస్యల పరిష్కారం, ప్రజల సంక్షేమం కోసం ముందుండి పోరాడిన ఎంపెల్లి రాజు - ఈసారి 4వ వార్డు మెంబర్‌గా ఎన్నికై మరింత విస్తృతంగా సేవ చేయాలని సంకల్పంతో బరిలోకి దిగారు.బీఆర్ఎస్ కార్యకర్తలు, యువత, మహిళా సంఘాలు, స్థానిక సంఘాలు ఏకగ్రీవంగా 'ఎంపెల్లి రాజు గెలుపు ఖాయం' అని ప్రకటిస్తున్నాయి.

## కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో ఈసీఐఈ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్, ఎం. శ్రీలత పదవీ విరమణ




**హన్మకొండ,నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ వరంగల్ (కిట్స్ వరంగల్) లోని స్టాఫ్ క్లబ్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ (ఈసీఐఈ) ప్రముఖ ప్రొఫెసర్ డాక్టర్ మాగంటి శ్రీలత పదవీ విరమణ మహోత్సవ వేడుకలను కిట్స్ వరంగల్ క్యాంపస్ లో ని సిల్వర్ జూబిలి సెమినార్ హాల్‌లో నిర్వహించిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ వివిధ హోదాల్లో 33 సంవత్సరాలు ప్రముఖ ప్రొఫెసర్, డాక్టర్ ఎం. శ్రీలత సేవలందించారని సగర్వంగా తెలిపారు. ప్రొఫెసర్, ఎం. శ్రీలత డీన్ స్టూడెంట్ అఫైర్స్, హెడ్ ఈసీఐ డిపార్ట్‌మెంట్, సెంట్రల్ లైబ్రరీకి ప్రొఫెసర్ ఇన్‌ఛార్జ్, ప్రొఫెసర్ ఐ/సి హెచ్‌ఎంపీ వంటి వివిధ హోదాల్లో సేవలందించారని అన్నారు. ఆమె ఏ పాత్ర పోషించినా, దానిని గొప్ప నిబద్ధత మరియు అంకిత భావంతో చేసింది. ఆమె సమయపాలన పాటించే, నిబద్ధత కలిగిన, అద్భుతమైన, విశిష్టమైన కెరీర్, మంచి ఉపాధ్యాయురాలు, నిర్వాహకురాలు, క్రమశిక్షణ, గౌరవాన్ని కాపాడుకునే వ్యక్తి, అని అన్నారు. ఆమెకు మంచి మానవత్వం ఉంది. డిపార్ట్‌మెంట్ మరియు ఇన్‌స్టిట్యూట్‌కు ఆమె చేసిన కృషి అద్భుతమైనది. ఆమె పోషించిన ప్రతి పాత్రకు గొప్ప న్యాయం చేసింది. ఆమెకు మంచి మానవత్వం ఉంది. మహిళా సాధికారతకు ఉత్తమ నాయకురాలు. ఆమె నైతికంగా బలంగా మరియు సాంకేతికంగా ఉన్నతంగా ఉంది మరియు పరిపాలనకు మా సంస్థకు విధేయురాలు. ప్రిన్సిపాల్ సంతోష కరమైన పదవీ విరమణ జీవితం ఉండాలని అధ్యక్ష వ్యాఖ్యలతో ముగించారు.ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి అండ్ ఫార్మర్ హుస్నాబాద్ యం యల్ ఏ కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి సంయుక్తంగా ప్రస్తుత పరిశ్రమ అవసరాలకు డాక్టర్ ఎం. శ్రీలత సంస్థకు చేసిన అంకిత భావ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, డీన్ అకడమిక్ అఫైర్స్, ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, ఇసిఐ విభాగాధిపతి ప్రొఫెసర్ కె. శివాని, స్టాఫ్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా, ప్రెసిడెంట్ సిఎస్ఎన్, ప్రొఫెసర్ వి.శంకర్, సెక్రటరీ డాక్టర్ ఎ. హరికుమార్, కోశాధికారి డాక్టర్ ఎం. కెప్టెన్ రణధీర్ కుమార్, కిట్స్ టీచర్స్ అసోసియేషన్ (కిట్‌స్టా), ప్రెసిడెంట్, ప్రొఫెసర్ కె. శ్రీధర్, కిట్‌స్టా జనరల్ సెక్రటరీ హెడ్, ప్రొఫెసర్ శ్రీకాంత్ పబ్బ, డాక్టర్ ఎం. శ్రీలత భర్త, పి.రమేష్ బాబు, డాక్టర్ ఎం. శ్రీలత బంధువులు, రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. సురేఖ, మురళీధర్, అన్ని డీన్లు, అన్ని అధిపతులు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ పిఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరా చారి, 200 మంది అధ్యాపకులు మరియు సిబ్బంది విద్యార్థులు పదవీ విరమణ పొందిన ప్రొఫెసర్ ఎం. శ్రీలత కి సంతోషకరమైన పదవీ విరమణ జీవితం ఉండాలని ఆకాంక్షించారు.

# ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ






**● డాన్స్ పోటీలు ప్రారంభం**

**సత్తుపల్లి, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :**పట్టణములో స్కూల్ లెవెల్ డాన్స్ కంపిటేషన్ ను శనివారం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. సత్తుపల్లి కళభారతి లో స్టెప్ అప్ డాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్ కిన్నెర మణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కూల్ లెవెల్ డాన్స్ పోటీలు ను ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా కళాకారులను, చిన్నారులను ఎమ్మెల్యే ఆశీర్వదించి నారు. అనంతరం సత్తుపల్లి పట్టణంలో రిటైర్డ్ ఎస్ ఈ వంగరి పద్మారావు, రాకేష్ నివాస గృహాములో ఏర్పాటు చేసిన శివ పూజ, భజన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పూజా కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా రుద్రాక్ష పల్లి గ్రామంలో గాది సత్యనారాయణ రెడ్డి చిత్రపటానికి పోరుమాళ్లను వేసి నివాళులర్పించారు. అనంతరము వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, డాన్స్ పోటీల కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



## ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డిని కలిసిన డీసీసీ అధ్యక్షులు నూతి

**● శాలువా కప్పి అభినందించిన రామసహాయం**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షులు నూతి సత్యనారాయణ పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డిని శనివారం నగరంలోని వారి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి సత్యనారాయణకు శాలువా కప్పి అభినందించారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఘన విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు విజయాబాయి, కొప్పుల చంద్రశేఖర్, ముళ్లపాటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హెూమియో వైద్య యోగా శిబిరము



**హన్మకొండ, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :**హనుమకొండ లోనిటీచర్స్ కాలనీ ఫేస్ 1 వడ్డేపల్లి గవర్నమెంట్ ఆయుష్ డిపార్ట్మెంట్ ఆర్ డి డి ప్రమీల దేవి ఆదేశాల మేరకు ఉచిత హెూమియో వైద్య యోగ శిబిరము డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భాను కుమార్ గవర్నమెంట్ ఆఫ్ హెూమియో డిస్పెన్సరీ వడ్డేపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రజిత యోగ ఇన్స్పెక్టర్ రాము లత ల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్స్ కాలని వాసులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచిత హెూమియోపతి మందులను పంపిణీ చేశారు. అలాగే యోగ ప్రాముఖ్యత పై ఉచిత అవగాహన కార్యక్రమం నిర్వహించి యోగ ధైనందిన జీవితంలో అభ్యసనం గూర్చిన శిక్షణను అందించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ కాలనీ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి డాక్టర్ మల్లిక డాక్టర్ పుల్లయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత నామినేషన్లకు ఏర్పాట్లను పూర్తి చేయండి

**● ఐదు మండలాల ఎంపీడీవోలు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కలెక్టర్ స్నేహ శబరీష్**

**హన్మకొండ, నవంబర్ 29(పిసిడబ్ల్యు న్యూస్):** జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఆదివారం నుండి మొదలవుతుందని, ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సంబంధిత మండలాల ఎంపీడీవో లు, అధికారులు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారుశనివారం హనుమకొండ కలెక్టరేట్ నుండి రెండో విడతలో నామినేషన్లు ఈ నెల 30 నుండి డిసెంబర్ 2 తేదీ వరకు స్వీకరించనున్న ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, పరకాల మండలాల ఎంపీడీవో లు, నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెండో విడత నామినేషన్ల ప్రక్రియ నేటి (ఆదివారం) నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎంపీడీవోల వద్ద నుండి నామినేషన్ల సామగ్రిని రిటర్నింగ్ అధికారులు వెంటనే తీసుకోవాలన్నారు. నామినేషన్ల సామగ్రి ని తనిఖీ చేసుకోవాలని సూచించారు. క్లస్టర్ నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో విద్యుత్తు సౌకర్యం ఉండాలని, కార్యాలయంలో పరిశుభ్రత బాగుండేలా చూసుకోవాలన్నారు. హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. డేటా ఎంట్రీ చేయడంలో ఆలస్యం జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ఎంసీసి నిబంధనలు పాటించాలని, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు తనిఖీలు చేయాలన్నారు. ఎక్కడ కూడా సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. కాగా రెండవ విడతలో ఆదివారం నుండి నామినేషన్ల స్వీకరణ జరిగే ధర్మసాగర్ మండలంలో 19 గ్రామ పంచాయతీలు, 186 వార్డులు, 186 పోలింగ్ కేంద్రాలు, హసన్ పర్తి మండలంలో 15 గ్రామ పంచాయతీలు, 138 వార్డు స్థానాలు, 138 పోలింగ్ కేంద్రాలు, ఐనవోలు మండలంలో 17 గ్రామ పంచాయతీలు, 170 వార్డులు, 170 పోలింగ్ కేంద్రాలు, వేలేరు మండలంలో 12 గ్రామ పంచాయతీలు, 106 వార్డులు, 106 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. పరకాల మండలంలో 10 గ్రామ పంచాయతీలు, 94 వార్డులు, 94 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

## దశదిన కర్మకు హాజరైన దయానంద్



**తల్లాడ, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :**పట్టణంలో మూకర మాణిక్యమ్మ దశదిన కర్మకు శనివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించినారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. అదేవిధంగా పెనుబల్లి మండలం గ్రామానికి చెందిన ఆళ్ల వెంకటరావు మృతి చెందగా ఆయన పార్థివాదేహాన్ని సందర్శించి పూలమాలలుతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ దుందేటి వీరారెడ్డి, మాజీ సర్పంచ్ వేమిరెడ్డీ కృష్ణారెడ్డి, పొట్టేటి జనార్దన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, రాయల రాము, జిల్లా యువజన నాయకులు కిరణ్, మాజీ జెడ్పిటిసి మూకర ప్రసాద్, తల్లాడ, పెనుబల్లి మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నామినేషన్ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను అదనపు డిసిపి (లా అండ్ అర్డర్) ప్రసాద్ రావు సందర్శించారు. కొణిజర్ల, తనికెళ్ళ, మంచుకొండ, అమ్మపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ ముగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చెసిన అదనపు పోలీస్ బందోబస్తుతో నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలు ధనలక్ష్మికి ఘన సన్మానం



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం(ఆర్ కృష్ణయ్య) జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలుగా కొరివి ధనలక్ష్మి ఎన్నికైంది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 'ఖమ్మం జిల్లా ఉద్యమకారుల ఫోరం' జిల్లా నాయకురాలు కొరివి ధనలక్ష్మి నూతనంగా జాతీయ బిసి సంక్షేమ సంఘం(ఆర్.కృష్ణయ్య) జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంగా కొరివి ధనలక్ష్మిని శాలువాలు, పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ విన్నర్ మాటేటి కిరణ్, ప్రైవేట్ ఉద్యోగుల యూనియన్ మహిళా నాయకురాలు పోతురాజు రమాదేవి, మరియ కుమారి, కళాకారులు పమ్మి రవి, ఉద్యమకారులు నాగులమీర, మంచికంటి నరేష్, గాజుల రవి, గొట్టిముక్కల శ్రీను, మల్లేష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం




**కల్లూరు, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఎన్నికల నిర్వహణలో భాగంగా అధికారులకు శనివారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో డి చంద్రశేఖర్ తెలిపారు.ఎన్నికల నిర్వహణ అధికారులకు ఇతర ఎన్నికల నిర్వహణ అధికారులకు రైతు వేదిక నందు ఎన్నికల నిర్వహణలో బాధ్యతలు విధులు పై చేయవలసినవి చేయకూడనివి కొన్ని విషయాలపై సహాయ ఎన్నికల అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ఏజీ సుదర్శన్ శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఎంపీఓ పరిమి రాజారావు, అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నేతలు...





**తిమ్మాపూర్,నవంబర్29(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇల్లంతకుంట మండలం పత్తికుంటపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్న వారిలో జుట్టు భాస్కర్, జుట్టు శేఖర్, మధు, నరేష్, సింగిరెడ్డి మనోహర్ రెడ్డి, బట్టు లక్ష్మణ్, నవీన్,అశోక్, ఓరుగంటి రవి, రాజు, వినోద్, పర్శరాములు, జేరిపోతుల అభిలాష్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ లో చేరిన వారంతా పార్టీశ్రేణులతో కలిసి మెలిసి పని చేయాలని కోరారు.ముఖ్యంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పంచాయతీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని, కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేయాలంటే పంచాయతీలను కైవసం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఉట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పత్తికుంటపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బి.తిరుపతిరెడ్డి, పార్టీ నాయకులు ఎల్కు రామస్వామి, నగేష్, జి.నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుష్ఠువ్యాధి చికిత్సతో పూర్తిగా నయమవుతుంది

- కుష్ఠువ్యాధిపై అపోహలు నమ్మొద్దు
- కుష్ఠువ్యాధి నిర్మూలనకు ప్రారంభదశలో గుర్తింపు, చికిత్స కీలకం
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనాలకోట రామారావు



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కుష్ఠువ్యాధి చికిత్సతో పూర్తిగా నయమవుతుందని,కుష్ఠువ్యాధి నిర్మూలనకు ప్రారంభదశలో గుర్తింపు, తగిన చికిత్స కీలకమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ధనాలకోట రామారావు అన్నారు. కుష్ఠ వ్యాధిపై నిర్వహించిన నెలసరి సమీక్ష సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ రామారావు మాట్లాడుతూ.. కుష్ఠ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి ప్రారంభదశలో గుర్తింపు, తక్షణ చికిత్సతో నిరంతర ఫాలోఅప్ అత్యంత ముఖ్యం అని సూచించారు. డిపిఎంవోలు, కుష్ఠువ్యాధి సమన్వయ అధికారులు ప్రతి నెలవారి ఆశా సమావేశంలో కుష్ఠువ్యాదిపై చర్చించి ఆశాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కుష్ఠ వ్యాధిపై మానిటరింగ్‌ను మరింత బలోపేతం చేయాలని, అనుమానిత కేసులపై సమగ్ర స్క్రీనింగ్ చేపట్టాలన్నారు. ఫీల్డ్ స్థాయిలో డేటా సేకరణ, ఫాలోఅప్, ఔషధాలు సమయానికి అందించడంపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలని సూచించారు. వ్యాధి లక్షణాల గురించి వివరించుతూ.. చర్మంపై రంగు మారిన, తెల్లటి మచ్చలు, ఆ మచ్చల ప్రదేశాల్లో స్పర్శ, చేమట పట్టక పోవడం చేతులు, కాళ్లు మొద్దుబారడం, నరాలు మందపాటు, నొప్పిలేకుండా గాయాలు కావడం ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. సమాజంలో ఇంకా కుష్ఠువ్యాధిపై అపోహలు, తప్పుదోవ పట్టించే అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. వాటిని తొలగించడానికి ఆశా కార్యకర్తల ద్వారా ప్రజల్లో అవగాహన, ఇంటింటి ప్రచారం, గ్రామసభలు, ఆరోగ్య, విద్యా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సరైన సమాచారం చేరవేయాలని సూచించారు. కుష్ఠువ్యాధి చికిత్సతో పూర్తిగా నయమయ్యేది. భయం, వివక్ష అవసరం లేదని వివరించారు. ఈ సమావేశంలో పిఎంవో భోజ నాయక్, డిపిఎంవో లు జిల్లాలోని వివిద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి వచ్చిన లెప్రసి నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## ఆకులవారి ఘనాపురం - 13వ వార్డు నుండి ఆవుల అక్షయ నామినేషన్ దాఖలు



**ఏటూరునాగారం, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ములుగు జిల్లా:ఏటూరునాగారం మండలంలోని ఆకులవారి ఘనాపురానికి చెందిన 23 ఏళ్ల యువ నాయకురాలు ఆవుల అక్షయ కాంగ్రెస్ పార్టీ తరఫున 13వ వార్డు మెంబర్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల స్వీకరణకు చివరి రోజు అయిన ఈ రోజు, గ్రామ ప్రజలు భారీగా హాజరై ఆమెకు సంఘీభావం తెలిపారు.గ్రామంలోని సమస్యలను నిరంతరం పర్యవేక్షిస్తూ, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించి సంబంధిత శాఖల అధికారులు మరియు రాష్ట్ర మంత్రి సీతక్క గారి దృష్టికి తీసుకెళ్లడంలో ఆవుల అక్షయ కీలక పాత్ర పోషిస్తున్నారని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఒక్క ఫోన్ కాల్ వచ్చినా వెంటనే ప్రజల ముందుకు వెళ్లి సమస్య పరిష్కారం అయ్యే వరకు కృషి చేసే నాయకత్వ లక్షణాలు ఆమెకు ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు.తన గ్రామంలోని యువత, మహిళలు, వృద్ధులుఅందరి మద్దతుతో, ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ 13వ వార్డు మెంబర్ బరిలోకి దిగిన ఆవుల అక్షయ, "ప్రజలకు సేవ చేయడం నా బాధ్యత. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు నిద్రపోను" అని తన సందేశాన్ని కార్యక్రమంలో తెలియజేశారు.నామినేషన్ కార్యక్రమం సందర్భంగా ఆకులవారి ఘనాపురం ప్రజలు భారీ ఎత్తున తరలి రావడంతో ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. యువత ఆవుల అక్షయకు మద్దతుగా నినాదాలు చేస్తూ ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. మహిళలు విశేష సంఖ్యలో పాల్గొని ఆమెను వార్డు మెంబర్‌గా భారీ మెజార్టీతో గెలిపించాలనే అభిలాషను వ్యక్తం చేశారు.గ్రామాభివృద్ధి, శుభ్రత, తాగునీరు, రోడ్లు, విద్యుత్ సమస్యలు, మహిళల సాధికారతఇలాంటి అనేక అంశాలపై గత కొంత కాలంగా ఆవుల అక్షయ చురుకుగా పనిచేయడం గ్రామస్తులను ఆకట్టుకుంది. ప్రజల సమస్యలను పట్టించుకునే నాయకురాలు కావడంతో, "ఈసారి వార్డు మెంబర్‌గా మా నాయకురాలే కావాలి" అని స్థానికులు స్పష్టంగా చెప్పారు.నామినేషన్ కార్యక్రమం ముగిసే వరకు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనడంతో, ఈ నామినేషన్ ఈసారి ఏటూరునాగారం మండలంలోనే అత్యంత చర్చనీయాంశంగా మారింది.

## డిసెంబర్ 1న కాంగ్రెస్ నూతన జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ ప్రమాణ స్వీకారం

- హాజరు కానున్న జిల్లా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, అనుబంధ సంఘాల నాయకులు



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** డిసెంబర్ 1న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీకి నూతన అధ్యక్షులుగా నూతి సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు. సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను నియమించిన విషయము అందరికీ తెలిసిందే. అందులో భాగంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి వైరా మండలం, లక్ష్మీపురానికి చెందిన సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు నూతి సత్యనారాయణ గౌడ్ ను నియమించగా డిసెంబర్ 1న మధ్యాహ్నం 3.00 గంటలకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, శాసనసభ సభ్యులు మట్టా రాగమయి, మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొనెదరు. వీరితో పాటు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు నాయుడు సత్యనారాయణ, రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు లు పాల్గొంటారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు, జిల్లాలోని మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ఆత్మ కమిటి చైర్మన్ లు, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రస్తుత, మాజి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఇక్కడ ఆటోలను నిలపడం నిషేధం

- పోలీసుల నిఘా ఏర్పాటు
- నిబంధనలు అతిక్రమిస్తే అదనపు రుసుము వసూలు







**తొర్రూరు ప్రతినిధి, నవంబర్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** అసలే ఇరుకు రోడ్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశం ప్రయాణికులు బస్టాండ్ ప్రాంగణంలోకి వెళ్లాలన్న బస్టాండ్ లోపల నుండి బస్సులు బయటికి వెళ్లే రహదారిలో ఇరువైపులా ఆటోలను నిలిపివేసి అందరికీ అంతరాయం కలిగిస్తున్నారని ఇక్కడ పోలీసు నిఘాను పెంచారు పోలీస్ అధికారులు. గతంలో పలుమార్లు హెచ్చరించినప్పటికీ కూడా ఆటో డ్రైవర్లు వినడం లేదని పేర్కొన్నారు. బస్టాండ్ ప్రాంతంలో ఆటో స్టాండ్ ను ఏర్పాటు చేసినప్పటికీ కూడా అక్కడ ఆటోలను నిలిపి వేయకుండా బస్సు బయటకు వెళ్లే ప్రాంతంలో ఆటోలు ఇష్టారాజ్యంగా నిలుపుతున్నారని పోలీసు ఉన్నతాధికారుల నిబంధనల మేరకు ఆటోల నిలిపివేయకుండా ఉండేందుకు పోలీస్ నిగా ఏర్పాటు చేశారు. శనివారం నుండి ఆ ప్రాంతాలలో ఆటోలను నిలిపివేయకుండా చూస్తామని ప్రతి ఆటో డ్రైవర్ కి ఈ ప్రాంతంలో ఆటోని నిలిపి వేయవద్దని హెచ్చరిస్తూ ఉన్నారు పోలీసులు. నిబంధనను అతిక్రమిస్తే అదనపు రుసుము వసూలు చేయబడుతుంది అని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ సర్కార్ బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తూ జారీ చేసిన జీవో 46 పై భగ్గుమన్న బిజెపి శ్రేణులు

- రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బిజెపి ఆందోళన....జీవో ప్రతుల దహనం... ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు..







**కరీంనగర్,నవంబర్29(పీసీడబ్ల్యూ న్యూస్):** బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 46 పై కరీంనగర్ బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు అడిచర్ల రాజు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి , జీవో 46 ప్రతులను దహనం చేశారు. ఈ ప్రోగ్రాం లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ , ఓబీసీ రాష్ట్ర నాయకులు అడిచర్ల రాజు లు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ చేసిన వాగ్దానాలన్నీ నీటి మూటలేనని స్పష్టంగా బీసీ సమాజానికి అర్థమైందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరిట కాంగ్రెస్ ఇన్నాళ్లు రాజకీయ డ్రామాలు చేసిందని, నేడు జీవో 46 జారీ చేసి బీసీలకు రిజర్వేషన్లను తగ్గించి కాంగ్రెస్ సర్కార్ బీసీ ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రస్తుతం స్థానిక సంస్థల్లో బీసీలకు కేవలం 22 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం దారుణం అన్నారు. దీంతో ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. జీవో 46 ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, లేకపోతే జరగబోయే ఎన్నికల్లో బీసీలు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుజ్జ శ్రీనివాస్, బండ రమణారెడ్డి ,ఎన్నం ప్రకాష్, నరహరి లక్ష్మారెడ్డి ,గుంజేటి శివకుమార్, శానగొండ వాసు, నాంపల్లి శ్రీనివాస్, మాసం గణేష్, అవదుర్తి శ్రీనివాస్ ,తిరుపతి సుధాకర్ పటేల్ ,హరి ప్రసాద్ పటేల్, ఎడ్ల ప్రసన్న , రంగు సంపత్ గౌడ్, కట్ట రాజు, వొద్నలా కోటేశ్వర్ బోయిని శ్రీనివాస్, పైడి ప్రసాద్ పర్వతం మల్లేశం, బత్తిని మహేష్, అజయ్ ,నారాయణ,తిరుమల్ రెడ్డి, కచ్చకాయల, రాజేంద్రప్రసాద్, గుంటుక శంకర్ లతోపాటు వివిధ మోర్చా బాధ్యులు, కరీంనగర్ జోన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం

**● సర్పంచి బరిలో మధుసూదన్ రెడ్డి ● లైన్ దాటను.. పార్టీ కోసమే పని చేస్తా**



**కల్లూరు, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అభ్యర్థి ఎవరైనా అధిష్టాన నిర్ణయం శిరోధార్యం అని, లైన్ దాటకుండా పార్టీ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేస్తానని శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కీసర మధుసూదన్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. ఆశావాహులు తన అనుచరులతో మంతనాలు, సంప్రదింపులు, రహస్య భేటీలు ప్రారంభించారు. అధిష్టానం అంగీకరిస్తే ఎన్నికలల్లో పోటీకి సిద్ధమయ్యే విధంగా వ్యూహ ప్రతి వ్యూహాలు మొదలుపెట్టారు. ఈ క్రమంలో కొన్ని గ్రామాల్లో అధికార పార్టీలోనే అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో అధిష్టానం ఎవర్ని సూచిస్తుందో అర్థం కాక మల్లగుల్లాలు పడుతున్నారు. వీరికి తోడు ఇండిపెండెంట్, బి ఆర్ ఎస్ పార్టీ నేతలు వ్యూహాత్మక రచనలు చేయడంతో గెలుపు రేసులో ఉన్న అభ్యర్థుల సైతం ఇరకాటం లో పడే పరిస్థితి ఏర్పడినట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో చతుర్ముఖ పోటీ ఏర్పడే అవకాశాలు ఉండగా అధికార పార్టీ కాంగ్రెస్ లోనే మరో ఇద్దరు పోటీకి సమాయత్తం అవుతున్నట్లు తెలియ వచ్చింది.ఎన్నో ఏళ్లుగా పార్టీలో పనిచేస్తున్న కీసర మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ పడుతున్నారు.అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థులు మాత్రం అధిష్టానం నిర్ణయం మేరకే పని చేస్తామని అంటున్నారు. అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని పార్టీని నష్టపరిచే విధంగా వ్యవహరించ బోమని మధుసూదన్ రెడ్డి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఎవరిని సూచిస్తే వారికి సంపూర్ణ మద్దతుతో పార్టీ గెలుపే లక్ష్యంగా సమిష్టిగా పని చేస్తామన్నారు. గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్నానని తెలిపారు. 2009 నుండి 14 వరకు పేరువంచ గ్రామపంచాయతీ లో ఉప సర్పంచ్ గా పని చేశానని అన్నారు. నాతో పాటు నా సతీమణి కీసర కృప సొసైటీ డైరెక్టర్ గా పనిచేస్తుందని అన్నారు. నిరంతరం ప్రజల క్షేమం రైతు సంక్షేమ కోసం పాటుపడుతున్నామని తెలిపారు. రైతులకు క్రాప్ లోన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రం ఓపెన్ చేయడం జరిగిందని, యూరియా విషయంలో ఏ సమస్య లేకుండా రైతులందరికీ యూరియా సప్లై విషయంలో సహాయ సహకారాలు అందించామని అన్నారు. గ్రామ అభివృద్ధిలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సహకారం ఉందని అధిష్టానం ఆదేశిస్తే ఎంత మంది బరిలో ఉన్న రంగానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. పార్టీలో ఉన్న నాయకులందరూ ఎటువంటి వర్గాలకు తావు లేకుండా కలిసి పనిచేయాలని నా యొక్క ఉద్దేశం అని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తాయని అన్నారు.

# రెండో విడత నామినేషన్ నేటి నుండి ప్రారంభం

**● నామినేషన్ సెంటర్లను పరిశీలించిన సీఐ గణేష్**

**● సెంటర్ వద్ద గుమకుడిన,ర్యాలీ తీసిన చట్టరీత్య నేరం**



**తొర్రూరు ప్రతినిధి, నవంబర్ 29(పిసీడబ్ల్యూ న్యూస్):** గ్రామపంచాయతీ ఎన్నికల కొరకు నీటి నుండి రెండో విడత నామినేషన్లు ప్రారంభం కాలున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నేటినుండి సెకండ్ ఫేస్ ఎన్నికలకు నేటినామినేషన్స్ తీసుకోవడం జరుగుతున్న తరుణంలో శనివారం తొర్రూరు సిఐ గణేష్ ఆధ్వర్యంలో అన్ని నామినేషన్ సెంటర్స్ ను పరిశీలన చేసి తగిన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా నామినేషన్ సెంటర్స్ వద్ద 163 బిఎన్ఎస్-ఎస్ సెక్షన్ అమలులో ఉన్న కారణంగా ఎవరూ కూడా నామినేషన్ సెంటర్స్ వద్ద గుమి కూడడం గాని ర్యాలీలు తీయడం గాని చేయరాదు , నామినేషన్ సెంటర్స్ వద్దకు పోటీ చేయు అభ్యర్థి మరియు అతనిని బలపరిచే ఇద్దరు వ్యక్తులు మాత్రమే రావలసి ఉంటుంది. నామినేషన్ సెంటర్ వద్ద 200 మీటర్ల లైను వరకు కూడా ఎటువంటి వాహనాలని నిలపరాదు అందుకుప్రజలందరూ సహకరించాలనినిబంధనలు సహకరించాలనిఅతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తోరూర్ ఎస్సై జి ఉపేందర్ తెలిపారు.

# గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమమే ముఖ్యం

**● గ్రామ ప్రజల మద్దతు ఉంది ● మంత్రి పొంగులేటి ప్రోత్సాహంతో రాజకీయంలోకి వచ్చా.. ● ఎమ్మెల్యే రాగమయి గెలుపుకోసం కృషి చేశా ● సర్పంచ్ బరిలో కీసర మోహన్ రెడ్డి**



**కల్లూరు, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పేరువంచ గ్రామ అభివృద్దే లక్ష్యంగా, గ్రామ ప్రజల క్షేమం కోసమే సర్పంచ్ బరిలో ఉంటానని శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు రిటైర్డ్ ఉపాధ్యాయులు కీసర మోహన్ రెడ్డి అన్నారు. 2014 నుండి రాజకీయాలలోకి వచ్చి ప్రజల వెన్నంటే ఉండి పనిచేశానని అన్నారు. వైయస్సార్సీపి పార్టీ నుండి 2014లో ఎంపీటీసీగా నా భార్య పోటీచేసిందని, నా కుటుంబాన్ని రాజకీయాల్లోకి తీసుకొచ్చింది రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. అప్పటినుండి వారి వెంట ఉంటున్నామని, వారు సూచనలు, ఆదేశాలతో సత్తుపల్లి శాసనసభ్యులుగా పోటీ చేస్తున్న డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గెలుపు కోసం విశేషమైన కృషి చేశానని అన్నారు. గ్రామములో ప్రజల పూర్తి మద్దతు నాకే ఉందని, ఏ సర్వేలో చూసిన నా గెలుపు నల్లేరు మీద నడకేనని ప్రజలంటున్నారని తెలిపారు. గ్రామ ప్రజల క్షేమంకోరే వ్యక్తి అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి మీరేనని ఏ నోట విన్న గ్రామములో వినపడుతుందని అన్నారు. స్వతహాగా ఉపాధ్యాయవృత్తిలో ఉండటంతో పాటు ప్రజల పక్షపాతి, విద్యావేత్త కావడం వల్ల ప్రజల ఆధారాభిమానాలు చూరగొన్నాడు. గ్రామంలో ప్రభుత్వము ఇచ్చే సంక్షేమ పథకాలు, అభివృద్ధి, పార్టీ అభ్యర్థి గెలుపుకు దోహదపడతాయని తెలిపారు. రెండు సంవత్సరాలుగా శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. అధిష్టానం పరిశీలించి ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడానికి ఆదేశిస్తే గెలుపుకోసం శక్తివంచనలేకుండా పని చేస్తానని అన్నారు. గ్రామంలో ప్రజల యొక్క వ్యక్తిగత అభిమానంతో పాటు పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు తోడైతే గెలుపు సునాయాసనముగా ఉంటుందని తెలిపారు. ఏది ఏమైనా ఒకవేళ అభ్యర్థిగా ప్రకటించకపోయిన కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉంటూనే, సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడం జరుగుతుందని ఖరాఖండిగా తెలిపారు. పేరువంచ గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపు గుర్రాల కోసం అధిష్టానం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి




**లైటింగ్, గ్రీనరీ, వాల్ పెయింటింగ్ ఏర్పాటుతో కళాక్షేత్రం ఆధునీకరణకు చర్యలు**

**కళలు, సాంస్కృతిక కార్యక్రమాల అవసరాలకు తగట్టు కళాక్షేత్రాన్ని తీర్చిదిద్దాలి**

**భక్త రామదాసు కళాక్షేత్రాన్ని సందర్శించి, చేపట్టవలసిన ఆధునీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రం ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం భక్త రామదాసు కళాక్షేత్రాన్ని మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. కళాక్షేత్రం మొత్తం కలియతి రుగుతూ చేయవలసిన పనులను పరిశీలించారు. కళా క్షేత్రంలో చేపట్టవలసిన ఆధునీకరణ పనులపై టాప్ ప్రూఫ్ లీకేజీ, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్, పార్కింగ్, కలర్ వాష్, పరిసరాలలో పచ్చదనం కోసం మొక్కల పెంపు, నిర్వాహణ, మరమ్మత్తు పనులపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. కళలకు, కళాకారులకు పుట్టినిల్లయిన ఖమ్మం జిల్లాలో ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆధునీకరించి, మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. భక్తరామదాసు కళాక్షేత్రం ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగు పర్చడం, పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటుకు చర్యలు, గోడలకు సంప్రదాయక వాల్ పెయిటింగ్స్, సీటింగ్ అరేంజ్మెంట్స్, టాప్ ప్రూఫ్ వాటర్ లీకేజీ, కళాక్షేత్రం బయట పరిసరాల్లో గ్రీనరికి చర్యలు, పూర్తి స్థాయి మరమ్మత్తు పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, కళాక్షేత్రంలో ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, వెనుక ఉన్న ప్రేక్షకులకు డయాస్ స్పష్టంగా కనిపించేలా రూపొందిచాలని అన్నారు. కళాక్షేత్రం సౌండ్ ప్రూఫ్, లోపల ఆడియో మైక్ వ్యవస్థ పక్కాగా ఉండేలా చూడాలని తెలిపారు. ముందు సీట్లలో కూర్చునే ప్రేక్షకులకు ఇబ్బంది కలగకుండా స్టేజీ ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు తయారుచేసిన మోడల్ డిజైన్ మ్యాప్ లు, ఆర్కిటెక్చర్ రూపొందించి నమూనా వీడియోను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమీషనర్ అనిల్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు సైదులు, మునిసిపల్ డిఇ ధరణి కుమార్, ట్లౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్, అధికారులు పాల్గొన్నారు.

# యాదవులకు జనాభాపరంగా హక్కులు కల్పించాలి

**- యాదవులను బిసి-డి నుండి బిసి-ఎ లోకి మార్చాలి**

**- ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సన్మాన సభలో మేకల మల్లిబాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్**







**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో 18శాతం ఉన్న యాదవులకు జనాభా నిష్పత్తి ప్రకారం హక్కులు కల్పించాలని, యాదవులను బిసి-డి నుండి బిసి-ఎ లోకి మార్చాలని ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో తొలి ఏకైక ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా శనివారం హైదరాబాదులో శు భం కన్వెన్షన్ హాల్ లో రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్, రాష్ట్ర గొర్రెల పెంపకం దారుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ కన్నెబోయిన రాజయ్య తదితర యాదవ సంఘాల నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో దాదాపు 50 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. సన్మానం కార్యక్రమంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... ఇప్పటికైనా చట్టసభలో మన యాదవుల సమస్యల్ని ప్రస్తావించడానికి శాసనసభ్యునిగా అడుగుపెడుతున్న నవీన్ యాదవ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. యాదవులకు జనాభాపరంగా చట్టసభలలో ప్రాతినిధ్యం లేకుండా పోయిందని, తక్కువ జనాభా కలిగిన వారు ఐకమత్యంతో పదవులు సాధిస్తున్నారని, తరతరాలుగా యాదవులపై భౌతికంగా, మానసికంగా, రాజకీయం గా, రిజర్వేషన్ల పరంగా నష్టం తో పాటు దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవులంతా ఏకతాటిపైకి వచ్చి సమస్యల్ని పరిష్కరి ంచుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. యాదవులు పశు వులు, గొర్రెలు వృత్తిని ఆధారంగా చేసుకుని అడవులలో జీవాలు మేపుకుంటూ కొండలు గుట్టలు ఎక్కి దిగుతూ, విష సర్పాలు, వన్యప్రాణులు దాడులతో ఎంతోమంది చనిపోతున్నారని, 50 సంవత్సరాలకే మోకాళ్ళ నొప్పులతో కదలలేని పరిస్థితిలో అనారోగ్యంతో ఉంటున్నారని ఇలాంటి దుర్భర జీవితం గడుపుతున్న యాదవులకు రాజ్యాంగంలో స్థానం లేకుండా పోయిందన్నారు. గతంలో యాదవులకున్న ఎస్.ఎన్.టి సర్టిఫికెట్ ను రద్దుచేసి బిసి-డి లో చేర్చడం చాలా అన్యాయమని, తిరిగి బీసీ-ఏ లోకి చేర్చాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 559, 1016 జీవోలను ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన ప్రతి గొర్రెల కాపరులకు బీసీ సోదరులు గీత కార్మికులు, చేనేత కార్మికులు, మత్స్య కార్మికుల్లాగా నష్టపరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సన్మాన గ్రహీత నవీన్ యాదవ్ యాదవుల సమస్యల్ని చట్టసభల్లో ప్రస్తావించి పరిష్కరిస్తానని, రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి కోదాడ శ్రీనివాస్ యాదవ్, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, రేఖ, మురళి, మారుతి ఎట్టయ్య, పుట్టా ఉపేందర్, పల్లెబోయిన శ్రీనివాస్, వర్ధబోయిన నరసింహారావు, మొరిమేకల నాగేశ్వరరావు, తోడేటి లింగరాజు, బరిగల రామ్మూర్తి, అంగడాల అనిల్, సంగం బిక్షపతి యాదవ్, వాకదాని కోటేశ్వరరావు, మేకల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానికంగా ఉంటూ ప్రజల్లో పేరున్న వ్యక్తినే

# సర్పంచిగా ఎన్నుకోవాలి

**కమలాపురం, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపురం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు మరికొద్ది రోజుల్లో జరగను న్న నేపథ్యంలో కమలాపురం గ్రామంలో రాజకీయం మరింత వేడెక్కింది. సర్పంచ్ పదవి కోసం గ్రామంలో అనేక మంది అభ్యర్థుల నుంచి ఆసక్తి వ్యక్తమవుతోంది. "నేనే సర్పంచ్ కావాలి" అనే కోరికలు, ఆశలు గ్రామ రాజకీయాలను మరింత రసవత్తరంగా మార్చాయి. గ్రామ అభివృద్ధి, ప్రజాప్రయోజనాలు ప్రధాన లక్ష్యంగా ఉండే నాయకత్వం అవసరమని గ్రామ పెద్దలు, మేధావులు అభిప్రాయపడుతున్నారు. కేవలం పేరు, ప్రతిష్టలతోనే సర్పంచ్ హెూదా నిర్ణయించకూడదని... నిజంగా ప్రజల్లో కలిసిమెలిసి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే నాయకత్వం ముందుకు రావాలని పలువురు కోరుతున్నారు.గ్రామ శ్రేయస్సు కోసం నిజాయితీగా పని చేసే నాయకుడు కావాల్సిన అవసరం ఉందని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఆలోచించి ఓటు హక్కును వినియోగించు కోవాలని గ్రామ ప్రముఖులు సూచిస్తున్నారు.త్వరలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుండగా, పర్యవేక్షణలో ప్రజాస్వామ్య ఉత్సవంగా ఈ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. అంతేకాదు గతంలో కొంతమంది సర్పంచిగా పోటీ చేసి, వివిధ




పదవులు లేకుండా, ఏలాంటి రాజకీయాలతో సంబంధం లేకుండా, ప్రజల్లో పేరు ఉన్న వ్యక్తిని, ఎన్నుకోవాలని మేధావులు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు కమలాపురం ప్రజలను కోరుతున్నారు.

హెూదాలతో పోటీ చేసి ఓడిపోయిన వారిని నమ్మి మోసపోకండి. ఎందుకంటే గతంలో వివిధ పార్టీలతో సంబంధం పెట్టుకొని అవకాశం కోసం ప్రస్తుత కాంగ్రెస్ పార్టీతో మాకు సంబంధం ఉంది. మాది కాంగ్రెస్ పార్టీ అని ప్రజలను నమ్మబలికి సర్పంచ్ కావాలని అత్యాశతో ప్రజలను మభ్యపెడుతున్నారు.

అటువంటివారిని నమ్మకండి. అటువంటి వారిలో ప్రస్తుతం సర్పంచ్ బరిలో ఉన్నారు.

జాగ్రత్తగా ప్రజలు గ్రహించి ఎవరిని ఎన్నుకోవాలో వారిని ఎన్నుకొని సర్పంచ్ని ఎన్నుకోవాలని, ఏలాంటి

## ఎఐసిసి ఆధ్వర్యంలో బాలరాజుకు ఘన సన్మానం

**ధర్నాసి బాలరాజు మరెన్నో పదవులు అలంకరించాలి**

**ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోశ్ కుమార్**



**కల్లూరు, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆంధ్రప్రభ సీనియర్ రిపోర్టర్ ధర్నాసి బాలరాజును ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా, జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీ జిల్లా సభ్యునిగా నియమించడంతో టీజీఎం చర్చి నందు శనివారం ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఏనోష్ కుమార్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి. నిర్మల్ కుమార్, మండల అధ్యక్షులు ఎబినేజర్, దయాకర్, జాన్ పరం జ్యోతి, కొత్తపల్లి మెషేక్, నతానియేలు, ఓనేసిం, నాగేశ్వరావు, రాజశేఖర్, తిమోతి పలువురు పాస్టర్స్ పాల్గొన్నారు.

## భార్య ఫిర్యాదుతో కేసు నమోదు

**సత్తుపల్లి, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండల పరిధి లో గంగారం 15 వ బెటాలియన్ కానిస్టేబుల్ నల్లబొయిన హన్మంతరావు మృతి చెందడంపై శనివారం తన భార్య విజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం 10 గంటల సమయంలో హనుమంతరావు పిసి 1176 సత్తుపల్లి లో తన ఇంటి ప్రక్కన ఖాళీ స్థలము లో నడుచుకొంటూ అక్కడే గుండెపోటు తో కుప్పకూలి పడిపోయారని, కుటుంబ సభ్యులు వెంటనే సత్తుపల్లి హాస్పటల్ కు తీసుకొని రాగా డాక్టర్ పరీక్షించి అప్పటికే చనిపోయినారు చెప్పనారు. ఇట్టి విషయంపై మృతుని భార్య నల్లబోయిన విజయ తన భర్త సరైన మరణ కారణం తెలుసు కొనుటకు శనివారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## తొర్రూర్ మండలంలో నామినేషన్ కేంద్రాలు ఇవే.



**తొర్రూరు ప్రతినిధి,నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని సర్పంచ్ వార్డు మెంబర్ల రెండవ విడత నామినేషన్ల పర్వం నేటి నుండి ప్రారంభం కానుంది. తొర్రూరు మండల లోని 31 గ్రామ పంచాయతీల గాను 10 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నాంచారి మడూరు, గుర్తురు, మాటేడు, చింతలపల్లి, అరిపిరాల, వెంకటాపూర్, అమ్మపురం, వెలికట్ట, చర్లపాలెం, మడిపల్లి.

## జర్నలిస్ట్ శ్రీనివాస్‌కు అశ్రు నివాళి(ఘన నివాళి)



**తొర్రూరు ప్రతినిధి,నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఒక మంచి మిత్రుని కోల్పోయిన జర్నలిస్టులు. మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ మాచర్ల శ్రీనివాస్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతి కి గురైందని శ్రీనివాస్ మిత్రులు అన్నారు.హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యం లో తొర్రూరు అతిథి గృహం ముందు ఏర్పాటు చేసిన సంతాప సభలో హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళపల్లి.హుస్సేన్,సభ్యులు, పాల్గొన్నారు. కార్యక్రమంలో డిజిటల్ విలేకర్లు పాల్గొని శ్రీనివాస్ కు సంతాప సభలో పాల్గొని పూలు సమర్పించి అతని ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాం అని అన్నారు.కార్యక్రమంలో డిజిటల్,విలేకర్లు,మహంకాళి.వెంకటేశ్వర్లు ,వెల్తూరి. పూర్ణచందర్,రాయిశెట్టి.ఉపేందర్,మడిపేది.కార్తీక్, ధరావత్ రాజేందర్,పస్తం.సాంబ.నాల్లం.శ్రీనివాస్.ఉమేశ్,హరీష్,శ్రీకాంత్ , మరియు అతని మిత్రులు పాల్గొన్నారు.

# 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు

**- రాష్ట్ర వ్యవసాయ శాఖల మంత్రివర్యులు ది తుమ్మల నాగేశ్వరరావు**

**- 220 కోట్లతో అభివృద్ధి క్రింద త్రాగునీటి పనులు**

**- నగరాన్ని ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**- ఖమ్మం నగరం 35వ డివిజన్ లో పర్యటించి 50.25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం నగరంలో 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, శనివారం ఖమ్మం నగరం 35వ డివిజన్ లో పర్యటించి 50.25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. నగరంలో చేపట్టే అభివృద్ధి పనులు నాలుగు కాలాల పాటు స్థిరంగా ఉండే విధంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. కార్పొరేటర్లు, ప్రజలు మున్సిపల్ కమీషనర్ కు సహకరిస్తూ పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చూడాలని అన్నారు. అమృత్ పథకం క్రింద ఖమ్మం మున్సిపాలిటీకి 220 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు కూర్చొని చేపట్టాల్సిన పనుల యొక్క డిపిఆర్ తయారు చేయాలని అన్నారు. డిసెంబర్ నెలలో అమృత్ పనులకు టెండర్ పిలిచి రాబోయే వేసవి కాలం నాటికి పనులు పూర్తి చేయాలని, నగర వ్యాప్తంగా 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో డ్రైయిన్ నిర్మాణం కోసం మరో 200 కోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే సౌకర్యం కల్పించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని, లకారం ప్రక్కన శిల్పారామం నిర్మిస్తున్నామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# జోసఫ్ మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు, పార్టీకి తీరనిలోటు



**- సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**

**- ఇనుపనూరి జోసఫ్‌కు నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రిటైర్డ్ లెక్చరర్, సిపిఎం సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజిక ప్రజా ఉద్యమకారుడు, బివికె సీనియర్ నాయకులు ఇనుపనూరి జోసఫ్ మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు, పార్టీకి తీరనిలోటని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. ఇనుపనూరి జోసఫ్ శనివారం ఉదయం తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పార్థివ దేహానికి, సిపిఎం పార్టీ జెండా కప్పి, పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ.. జోసెఫ్ టీచర్ గా, లెక్చరర్ గా అనేక ప్రజాతంత్ర ఉద్యమాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. ఉపాధ్యాయ రంగంలో చాలాకాలం పని చేశారని, సామాజిక రంగంలో, పార్టీ అకాడమిక్ రంగంలో ఎనలేని సేవలందించారన్నారు. ఆయన రిటైర్మెంట్ తర్వాత ఖమ్మం బోడెపుడి విజ్ఞాన కేంద్రంలో మేనేజింగ్ కమిటీ సభ్యులుగా అనేక సేవలుచేశారని కొనియాడారు. పార్టీ జిల్లా సెంటర్లో ఆదివారం మీకోసం ఏవిఎంను ప్రారంభించటంలో ముఖ్యపాత్ర పోషించారని, మధ్యతరగతి ఉద్యోగస్తులు, రిటైర్డ్ టీచర్లను కదిలించి అనేక కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేసుకున్నారు. జోసఫ్ మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు, పార్టీకి తీరని లోటు అన్నారు, జోసఫ్ సేవలు పార్టీ, ప్రజాసంఘాలకు చేసిన సేవలను కొనియాడారు. ఆర్థికంగా వెనకబడ్డ అనేకమందికి చదువుకోవడానికి ఆర్థిక సహాయం చేసిన ఘనత ఆయనదన్నారు. జోసఫ్ మృత దేహాన్ని సందర్శించి నివాళ్లు అర్పించిన వారిలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, వై. విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మాదినేని రమేష్, బొంతు రాంబాబు, మెరుగు సత్యనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, బండారు రమేష్, ఎస్. నవీన్ రెడ్డి, నంద్ర ప్రసాద్, సుదర్శన్ రెడ్డి, ఎస్కే బషీరుద్దీన్, మెరుగు రమణ, పార్టీ సీనియర్ నాయకులు ఎం. సుబ్బారావు కె. హిమబిందు, టిఎల్ నరసయ్య, డాక్టర్ సిహెచ్ భారవి, ఆర్. ప్రకాష్, నందిగామ కృష్ణ, గుమ్మడి నరసయ్య, మర్రి బాబురావు, నందిపాటి పావని, బీబీ, మర్రి శ్రీదేవి, బివికె బాధ్యులు వై శ్రీనివాసరావు, వాసిరెడ్డి వీరభద్రం, ఎస్కే ఆఫ్జల్, శివన్నారాయణ గోవిందరావు, జాన్ సార్ తదితరులు భౌతికాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. **జోసెఫ్ మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం : నున్నా నాగేశ్వరరావు** రిటైర్డ్ లెక్చరర్, సిపిఎం సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజిక ప్రజా ఉద్యమకారుడు, బివికె సీనియర్ నాయకులు ఇనుపనూరి జోసఫ్ మృతికి సిపిఎం జిల్లా కమిటీ తీవ్ర సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నట్టు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. జోసఫ్ మరణం పార్టీ, ప్రజా సంఘాలకు తీరని లోటన్నారు. ప్రధానంగా బోడో పూడి విజ్ఞాన కేంద్రంలో మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ప్రధాన భూమిక పోషించి, పనిచేశారని గుర్తు చేశారు. పార్టీ అకాడమిక్ సెల్ రంగంలో చెసిన సేవలు, జిల్లా పార్టీ అధ్యయన కేంద్రంలో ఆదివారం మీకోసం స్టడీ సర్కిల్స్ లో నిర్వహించడంలో ప్రధాన భూమిక పోషించారని గుర్తు చేశారు. సామాజిక సమస్యలపైన అనేక పోరాటాలకు, ఉద్యమాలకు నాయకత్వం వహించారని అన్నారు. **జోసెఫ్ పార్థివదేహం మమతా కాలేజ్‌కు అప్పగింత** ఇనపనూరు జోసెఫ్ పార్థివ దేహాన్ని మమతా కాలేజ్ సూపరింటెండెంట్, సిబ్బందికి పరిశోధన నిమిత్తం కాలేజీ సిబ్బందికి జోసఫ్ కుటుంబ సభ్యులు కుమారుడు, కుమార్తె ఆయన మృతదేహాన్ని అప్పజెప్పారు.

# అబుజ్ మాడ్

ఒకనాడు నేను
ఎవ్వరు అడుగు పెట్టని
ఎవరికీ తెలియని కారడివిని
మీరు నా దరికి వచ్చారు.

పిడిత ప్రజల విముక్తి కోసం
భారత విప్లవోద్యమానికి
మీకు రక్షణగా నిలిచాను
నీడను ఇచ్చాను.

మీరు నా అడవి బిడ్డలైన
ఆదివాసులకు అండగా నిలిచారు
వారి జీవనవిధానంలో
మార్పును తెచ్చారు.

విద్య. వైద్యం. వ్యవసాయ రంగంలో
అభివృద్ధిని చూపారు.
జనతన సర్కారుతో నన్ను
ప్రపంచానికి చూపెట్టారు

నా సంపదపై కన్నుపడిన
బడా కంపెనీలు



ఆ సంపదను కొల్లగొట్టానికి
అడ్డుగా వున్నారు మీరు

బడా కంపెనీలకు అండగా వున్నా
హైందవ రాజ్యం.
మీమ్ములను అంతమొందించడానికి
అడుగడుగునా నిఘా పెట్టింది

కగార్ పేరుతో యుద్ధం అంటూ
మీమ్ములను చంపుతువుంటే
నా మనస్సంతా విలవిలలాడుతూవుంది

మీమ్ములను కాపాడుకోలేక!

ఈ అడవి ఆదివాసీబిడ్డా
దండకరణ్యాంకే సింహం
మా హిడ్మాను చంపి
గద్దల వాళుతుండ్లు అడవిపై
బడా కంపెనీలు.

– శ్రీహరి

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మ



**చిట్యాల నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో చిట్యాల ఎంపీటీసీ – 1 సభ్యులు కట్కూరి పద్మ – నరేందర్ బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ కండువా కప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరు ప్రజాపాలన ప్రభుత్వంకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీతో ఎన్నో కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ చేరిక కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట చిట్యాల మండల ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కుల పెద్దలను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు వైద్యుల అంజన్ కుమార్





**కరీంనగర్ టౌన్ నవంబర్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కొత్త అధ్యక్షులుగా ఇటీవల నియమితులైన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వైద్యుల అంజన్ కుమార్ నేడు నగరంలోని పలు కుల సంఘాల జిల్లా అధ్యక్షులను వారి కార్యాలయాలలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,“నా నియామకంపై చూపించిన అభిమానం, ఆప్యాయతకు అన్ని కుల పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు. మీ అందరితో ఉన్న అనుబంధం ఎల్లప్పుడూ ఇలానే కొనసాగాలి. నా ఎదుగుదల కోసం ఆశీస్సులు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటాను. ఈ బాధ్యత నాకు అందడంలో పరోక్షంగా, ప్రత్యక్షంగా తోడ్పడిన అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదాలు” అని పేర్కొన్నారు. నగరంలోని విభిన్న వర్గాలతో ఐక్యతను పెంపొందిస్తూ, భవిష్యత్తులో ప్రజాసేవను మరింత బలోపేతం చేయాలనే సంకల్పాన్ని అంజన్ కుమార్ వ్యక్తం చేశారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- కొత్త, పాత, వర్గాలు, గ్రూపులు అనే తేడా లేకుండా కాంగ్రెస్ కోసమే పనిచేయాలి
- పార్టీకి ద్రోహం చేస్తే చర్యలు తప్పవు
- డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ



**సత్తుపల్లి, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జరగబోయే స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని డిసిసి జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. శనివారం సత్తుపల్లి పట్టణంలో ద్వారకాపూరి కాలనీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకు డీసీసీ నూతన అధ్యక్షులు నూతి సత్యనారాయణ బాధ్యతల అనంతరం సత్తుపల్లి క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఆయనకు ఘన స్వాగతం పలికి ఎమ్మెల్యే రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ మాట్లాడుతూ.. స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ విజయంతో గెలవాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లాలో ఉన్నటువంటి ఉపమంత్రివర్యులు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలో జరిగిన సంక్షేమము, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గడపకు చెప్పాలని తెలియజేసారు. కొత్త, పాత అని తేడా లేకుండా కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా ఏటువంటి వర్గాలు, గ్రూపులు లేకుండా అభ్యర్థులను గ్రామ కాంగ్రెస్ కమిటీలు ఎంపిక చేసుకోవాలని తెలియజేసారు. కాంగ్రెస్ పార్టీలో వుంటూ పార్టీకీ ద్రోహం చేస్తే పార్టీ క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యూత్, ఎన్ఎస్యుఐ నాయకులు పాల్గొన్నారు.



# పుష్పాభిషేకాన్ని విజయవంతం చేయండి: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** డిసెంబర్ 6న ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన పుష్పాభిషేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పుష్పాభిషేక కార్యక్రమ కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... పిడమర్తి రవి ఆధ్వర్యంలో చేపట్టిన భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి రోజు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహంపైన హెలికాప్టర్ ద్వారా నిర్వహించే పుష్పాభిషేకం కార్యక్రమానికి వేలాదిమందిగా తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని అంబేద్కర్ ని వారి ఆలోచనలను గౌరవించే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మర స్టాలిన్, బోరెల్లి సురేష్, అందే కృష్ణ, నక్క మహేష్, మాదుగుల శివ, సమ్మయ్య, భావాండ్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పసుపులేటి శ్రీలత దంపతులు కాంగ్రెస్‌లోకి చేరిక

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి



**నేలకొండపల్లి, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** నేలకొండపల్లి పట్టణానికి చెందిన సాయిరాం మెడికల్ నిర్వాహకులు పసుపులేటి శ్రీలత – ఉపేందర్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు గెలుపు గుర్రాలకే అవకాశం ఉంటుందని స్పష్టంచేశారు. అందరూ ఏకతాటిపై పనిచేసి పార్టీ అభ్యర్థిని ఘనవిజయంతో గెలిపించాలని దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వ రరావు, మామిడి వెంకన్న, మైసా శంకర్, రాంబాబు, దోసపాటి చంద్రశేఖర్, కనమర్లపూడి రమేష్, రాయపూడి నవీన్, ఐతనబోయిన శ్రీను, మన్నే రవి, లక్కమ్ ఏడుకొండలు, కొడాలి గోవిందరావు, వాకా శ్రీనాథ్, రమేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, సుభాన్, వంగవీటి రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ కృష్ణయ్య వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు - పోలీసు కృష్ణయ్య వర్ధంతిసభ గోడ పత్రికలను విడుదల చేసిన ముదిరాజ్ నాయకులు**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** డిసెంబర్ 1న తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పోలీసు కృష్ణన్న ముదిరాజ్ వర్ధంతి సభను విజయవంతం చేయాలని, ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు అన్నారు. పోలీసు కృష్ణయ్య ముదిరాజ్ వర్ధంతి సభ గోడ పత్రికలను శనివారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకట నరసయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న తరుణంలో పోలీస్ కృష్ణయ్య పోలీస్ డిపార్ట్మెంట్లో సర్వీసులో ఉండి ఆయన కుటుంబాన్ని కూడా ఆలోచించకుండా తెలంగాణ వస్తదో రాదో అనే ఆందోళనతో వారి ప్రాణాన్ని బలిదానం ఇచ్చి తెలంగాణ ఉద్యమానికి మరింత ఊపిరి పోసినాడని కొనియాడారు. కృష్ణయ్య ముదిరాజ్ త్యాగాలకు గుర్తుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి యొక్క విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని హైదరాబాదులో విగ్రహావిష్కరణ చేయాలని, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్యాంక్ బండ్లపై పోలీస్ కృష్ణయ్య విగ్రహాల ఆవిష్కరణ చేపట్టాలని, వారి వర్ధంతి, జయంతులను కూడా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. బిసిఎఫ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ములకలపల్లి సంగమేశ్వరరావు మాట్లాడుతూ.. పోలీస్ కృష్ణయ్య త్యాగాలను గుర్తించి వారు జన్మించిన కామారెడ్డి జిల్లాకు పోలీస్ కృష్ణయ్య జిల్లాగా నామకరణం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పోలీస్ కృష్ణయ్య వర్ధంతి కార్యక్రమలు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో పిట్టల రాంబాబు ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ సహాయ కార్యదర్శి నర్ల శేషయ్య ముదిరాజ్, ఎరకల రమేష్ ముదిరాజ్, యూత్ నాయకులు తవడబోయిన కృష్ణ ముదిరాజ్, తెలంగాణ ఉద్యమకారుడు లింగనబోయిన సతీష్ ముదిరాజ్, వెంగంపల్లి సురేష్ ముదిరాజ్, లింగనబోయిన నరేష్ ముదిరాజ్, ముద్రబోయినకోటిముదిరాజ్,తదితరముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.

# సింగరాయకొండలో మంత్రి డీఎస్ బీవీ స్వామి పర్యటన

**ఒంగోలు నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిర్మాణంలో ఉన్న ఎస్సీ సంక్షేమ వసతి గృహం, చేపల మార్కెట్ పనులను పరిశీలిం చిన మంత్రి పనుల్లో నాణ్యతను పరిశీలించిన మంత్రినిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించిన మంత్రి స్వామిపనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దుపేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి, కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతమంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి

# కపిల్ కుటీర్ ఆధ్వర్యంలో పిల్లల దత్తత కార్యక్రమంపై అవగాహన...







**కరీంనగర్,నవంబర్29(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ లో గల సంక్షేమ ట్రస్ట్ కపిల్ కుటీర్ శిశు సంరక్షణ కేంద్రంలో “దత్తత మాసం” సందర్భంగా పిల్లలను దత్తత తీసుకున్న తల్లిదండ్రులు , దత్తతకు దరఖాస్తు చేసుకున్న వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి మార్త సరస్వతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో న్యాయపర పైన దత్తత, రక్తసంబంధీకులనుండి మాత్రమే పిల్లలను దత్తత తీసుకోవాలనే విషయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ శ్రీరామోజు ధనలక్ష్మి ,డిసిపిఓ పర్వీన్ , సంరక్షణ కేంద్రం ఉపాధ్యక్షుడు వకులా వకులా– రాజారెడ్డి. డి సి పి యు , చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది శిశుగృహ మేనేజర్ తేజస్వి పూదరి శాంత,జోగు తిరుపతి,రాజు చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ , మాదుగుల రమేష్, మాదాసు కవితా దేవి, మునిగంటి మునిగంటి రాజకుమార్ రాజకుమార్ సాదినేని రమేష్, నాయిని స్వప్న సుందరగిరి సాయి కిరణ్ గౌడ్, కడే మహేష్, ఎడ్ల ప్రియాంక సంరక్షణ సిబ్బంది శ్రీనివాస్ , కృష్ణవేణి, బాల సదన్ సూపరిండెంట్ సంతోషిని , శ్రీలత, లక్ష్మి సరస్వతి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చేసిన స్వరాష్ట్ర ఉద్యమస్ఫూర్తి పదిలం

**మూడేళ్లలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం**

**మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు స్థానిక సంస్థల ఎన్నికల గుణపాఠం చెప్పాలి**

**కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ కార్యకర్తలను వేదిస్తే సహించేది లేదు. కార్యకర్తలకు, నాయకులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది.**

**ఘనంగా కేసీఆర్ దీక్షా దివస్ వేడుకలు**












**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు నవంబర్ 29 కేసీఆర్ దీక్షా దివస్, అలుపెరగని స్వరాష్ట్ర పోరాటం అంతిమ ఘట్టానికి చేరిన సమయంలో తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో.. తేలాలంటూ నాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి తెగించి బెరగీసిన యోధుడు కేసీఆర్. పోరాడితే పోయేదేముంది.... గెలిస్తే జైత్రయాత్ర ఓడితే నా శవయాత్ర అంటూ గర్జించి ప్రజలను ఉద్యమంవైపు నడిపించిన నాయకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, నాటి ఉద్యమ యోదుడు కేసీఆర్, కాంగ్రెస్ పాలన, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సమైక్య పాలకుల, పార్టీ కుట్రల మధ్య 11 రోజుల ఆమరణ నిరాహారదీక్షతో చావు అంచుల దాకా వెళ్లినా పట్టు విడవని కేసీఆర్ ఉక్కు సంకల్పంతోనే రాష్ట్ర సిద్ధించింది. రాష్ట్ర సాధన ఉద్యమంలో ముందు తెలంగాణ ప్రజల దశాబ్దాల స్వప్నం... ఆ తరువాతే నా ప్రాణం అని... ఉద్యమం ఆగదు, పోరాటం చేసుడే అంటూ యావత్ తెలంగాణ సమాజాన్ని ముందుకు నడిపించిన నాయకుకుడు కేసీఆర్. దశాబ్దాల స్వప్నం నేరవేరాలన్న సంకల్పంతో ఆంద్రా వలస పాలనకు చరమగీతం పాడి తెలంగాణ ద్యాస శృంఖలాలను తెలించిన అంకుంఠిత దీక్షా బలం ఉన్న నాయకుడు మన కేసీఆర్ తెలంగాణ స్వరాష్ట్ర పోరాటానికి సర్వంగా జై కొడుతూ.. కేసీఆర్ అద్భుత పోరాటాన్ని స్మరించుకుంటూ దీక్షా దివస్ ను ప్రతి గ్రామంలో జరుపుకోవాల్సిన అవసరం ఉందని, యువతకు తెలంగాణ ఉద్యమ నేపథ్యం, స్వారాష్ట్ర సాధనలో కేసీఆర్ చేసిన త్యాగాలను వివరించాల్సిన భాధ్యత ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు ఉంది. ఢిల్లీ మెడలు వంచేందుకు కేసీఆర్ అమరణ దీక్షతో నాటి కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యూపీఏ ప్రభుత్వం గత్యంతరం లేని పక్షంలో రాష్ట్రం ప్రకటించింది. భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమెల్సీ తాత మధుసూదన్ అధ్యక్షతన జరిగిన వేడుకలలో భాగంగా నగరంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు నగరంలోని అమవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుంచి బైపాస్ రోడ్డులో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఎన్ఎస్పీ రోడ్డులో ఉన్న బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ దీక్షా దివస్ చిత్రపటానికి పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ తో పాటు మాజీ మంత్రి పువ్వాడ అజయకుమార్, మాజీ ఎమ్మెల్యేలు సంద్ర వెంకటవీరయ్య, బాణోత్ చంద్రావతి, కందాళ ఉపేందర్రెడ్డి, మాజీ జడ్పీ చైర్పర్సన్ లింగాల కమల్ రాజు, నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభా కార్యక్రమంలో నాయకులు, ఉద్యమ నాయకులు మాట్లాడారు.

**బిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది: ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్**

జిల్లాలో బిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, అధికార పార్టీ బెదిరింపులకు భయపడే అవసరమేలేదన్నారు పాలేరు, మదిర నియోజకవర్గాలలో ఇప్పటికే మంత్రుల సహకారంతో బీఆర్ఎస్ కార్యకర్తలను వేదింపులకు గురిచేస్తే వారు ఆత్మహత్యయత్నం చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ చేసిన దీక్షా దివస్ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకపోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలింపించాలని, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

**బ్రతికున్నంత వరకు కేసీఆర్ చేయి వదిలేది లేదు: మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

బతికి ఉన్నంత వరకు కేసీఆర్ చేయి వదిలే ప్రసక్తే లేదని అన్నారు. జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని, రానున్న మూడేళ్లలో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ సాధకులు కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తంచేశారు. ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రం రాకుండా అడ్డుకున్న సమ్మైవాదులు, తెలంగాణ ఉద్యమాన్ని అణిచివేసేందుకు చంద్రబాబుకు మద్దతుగా రేవంతరెడ్డి రైఫిల్ తన కారులో పెట్టుకుని తిరిన విషయం మరిపోయాడాని అని అన్నారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్ సమైఖ్య వాదుల కుట్రలతో వెనక్కు తీసుకోవడంతో వందల మంది యువత ఆత్మ బలిదానం చేసుకున్నారని దీనికి కారణం కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వేదింపులకు గురి చేస్తే సహించేది లేదని, ప్రజలు ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ధైర్యంగా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాటి పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎంతోమంది నాయకులు తమ స్వార్థంకోసం పార్టీలో చేరి అధికారాన్ని అనుభవించి నేడు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి కేసీఆర్ పై అవాకులు చవాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కెటీఆర్ సారధ్యంలో పార్టీ విజయం సాధిస్తుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కేసీఆర్ ఉద్యమాన్ని అణిచి వేసేందుకు చేసిన కుట్రలను తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టారన్నారు. కేసీఆర్ రెక్కల కష్టంతోనే నేడు కాంగ్రెస్ నాయకులు అనుభవిస్తున్న పదవులన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకుంటే కాంగ్రెస్లో రేవంతరెడ్డి సీఎం అయ్యోవారా... మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ అధ్యక్షులు అయ్యోవారా.. అని ప్రశ్నించారు. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పక్కన పెట్టి తెలంగాణ స్వప్నాన్ని నిజం చేసిన కేసీఆర్ ను తిడుతూ కాలం వెల్లబుచ్చుతున్నారని విమర్శించారు. కేసీఆర్ చేసిన ఉద్యమ చరిత్రను గ్రామ స్థాయిలో ప్రజలకు వివరించాలని, ప్రభుత్వ పాలన వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

**కేసీఆర్ దీక్షా దివస్ స్ఫూర్తితో ముందుకు పోవాలి: మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య**

తెలంగాణ ఉద్యమ సాధకులు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన దీక్షా దివస్ స్ఫూర్తితో ముందుకు పోవాలి. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ చేసిన హామీలను అమలు చేసేందకు ఆ పార్టీ నాయకులను నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆర్థికంగా ఎంతో ప్రగతి సాధించిన రాష్ట్రం నేడు తిరోగమనంలో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేందకు చిత్తశుద్ధి లేదని, నేడు రైతులు, యువత, మహిళలు, వృద్ధులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రస్థుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో దొడ్డి దారిన గెలిచేందుకు అధికార యంత్రాన్ని అడ్డు పెట్టుకొని బీఆర్ఎస్ నాయకులను బెదిరిస్తున్నారని, అధికారులే నామినేషన్ వేసేందుకు వస్తున్న నాయకులను ఏకగ్రీవం చేసుకోవాలని సూచించిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులే లక్ష్యంగా బెదిరింపులకు పాల్పడటం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలలో పోటీచేసి ప్రజల మద్దతుతో గెలవాలని సూచించారు. అధికారపార్టీ బెదిరింపులకు ఎవరు భయపడరాదని, పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. మూడేళ్లలో జరిగే శాసనసభ ఎన్నికలకు ఇప్పటి నుంచే ప్రజలను, యువతను చైతన్యం చేయాలని సూచించారు.

**ప్రజల పక్షాన నిలిచేది బీఆర్ఎస్సే..: మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్రెడ్డి**

ప్రజల అవసరాలను, రాష్ట్ర అభివృద్ధిని కొనసాగించేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల్లో గెలిచేందకు కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను అమలు చేయాలని, లేకుంటే ఈ స్థానిక సంస్థ ఎన్నికల్లో బుద్ధి చెప్పుతారన్నారు. కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ అండగా ఉంటుందన్నారు. కేసీఆర్ సాధించిన రాష్ట్రంలో నేడు రాజకీయ పదవులు అనుభవిస్తూ అదే మహనేతపై నిందారోపణలు చేయడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర అభివృద్దిని పక్కన పెట్టి బీఆర్ఎస్ పార్టీపై ఆరోపణలు చేస్తూ కాలం వెల్లదీయడం సరైనది కాదన్నారు.

**సంక్షేమాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్: మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతి**

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలిందన్నారు. ఈ వర్గాల అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ నేడు ఆయా వర్గాలను నిరాధరణకు గురి చేస్తుందన్నారు. నాటి ఉద్యమ సమయంలో అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ఉండి తెలంగాణ వాణిని వినిపించే అవకాశం ఉండటం అదృష్టంగా భావిస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ నేత కేసీఆర్ ఉద్యమ పటిమను దగ్గరగా చేసే అవకాశం దక్కిందన్నారు. ఇలాంటి మహనేత సారధ్యంలో పని చేయడం ఎంతో ఉత్సాహాని ఇస్తుందన్నారు. కేసీఆర్ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాలన్నారు.

**ఉద్యమనేత కేసీఆర్పై ఆరోపణలు చేయడం తగదు: మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**

తెలంగాణరాష్ట్ర సాధనకు తన ప్రాణాన్ని ప్రణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఆరోపణలు చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు తగదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి నిరంతరం కృషిచేసి ఎడారిగా ఉన్న తెలంగాణను బంగారు తెలంగాణ చేసిన మహనేత కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన గాలికి వదిలిందని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యాకర్తలను వేదింపులకు గురిచేయడం, నాయకుల మీద కేసులు పెట్టడం తప్పా అభివృద్ధి చేసేదిలేదని ఆరోపించారు. ఈ వేడుకలలో నాటి ఉద్యమ నాయకులు, కేసీఆర్ తో కలిసినడిసిన ఉద్యమ కారులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, ఉప్పుల వెంకటరమణ, బీఆర్ఎస్ నాయకులు, న్యాయవాదుల జేఏసీ నాయకులు బిచ్చాల తిరుమలరావులు ఉద్యమం నాటి జ్ఞాపకాలను, సమ్మైవాదుల కుట్రలను వివరించారు. ఉద్యమ కారులు పగడాల నరేంద్ర, మేకల సుగుణారావు, సంపత్, నరేష్, పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, రూరల్ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, గ్రంథాలయ మాజీ చైర్మన్ ఖమర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షులు తాజుద్దీన్, నగర పాలక సంస్థ ఫ్లోర్ లీడర్, కార్పోరేటర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, తదితర నాయకులు పాల్గొన్నారు.